# UNIT V

## Lesson 26

### సినిమాకు పోదాం; వస్తావా?

### LET'S GO TO MOVIE; WILL YOU COME?

| | | | |
|---|---|---|---|
| రవి | : | వెంకటేశ్వర్లూ! సుబ్బారావు! కృష్ణమూర్తి మనల్ని చూడాలి అంటున్నాడు. | Venkateswarlu! Subbarao! Krishnamurti says that he has (wants) to see us. |
| సుబ్బా | : | మమ్మల్ని కూడా చూడాలి అంటున్నాడా? | Is he saying that he has to see *us* also. |
| రవి | : | ఆ! నిన్ను, వాణ్ణి – ఇద్దర్నీ చూడాలి అంటున్నాడు. మీరు ఇప్పుడు వెళ్ళండి. నేను సాయంత్రం వస్తాను. | Yeah! He says he has to see you and him both. You go now. I will go in the evening. |
| సుబ్బా | : | మేం కూడా సాయంత్రమే వస్తాం. | We also come in the evening. |

| | | |
|---|---|---|
| రవి : | మీరు వాళ్ళ నాన్నగారితో మాట్లాడాలి గదా! | You have to talk to his father. Don't you? |
| సుబ్బా : | అవును. | Yes. |
| రవి : | ఆయన ఈ టైములో రోజూ ఇంటి దగ్గరే ఉంటారు. ఇప్పుడే వెళ్ళండి. | He will be at home at this time daily. You go right now. |
| సుబ్బా : | సరే! నువ్వు సాయంత్రం వస్తావా? | Okay. Will you come in the evening? |
| రవి : | ఆ! సాయంత్రం నాతో శారద కూడా వస్తుంది. | Yes. Sarada will also come with me in the evening. |
| సుబ్బా : | ఇప్పుడు వెళ్ళటానికి మాకు బస్సు దొరుకుతుందా? | Do we get bus to go now? |
| రవి : | ఆ! చాలా దొరుకుతాయి. అక్కడ నిల్చోండి. పదమూడో నెంబరు బస్సు వస్తుంది. | Yes. You get many. You stand (wait) there. Bus number thirteen will come. |
| సుబ్బా : | టిక్కెట్టు ఎంత? | What is the fare? |
| రవి : | నాలుగు రూపాయల యాభై పైసలు తీసుకుంటాడు. | He will take (collect) four rupees and fifty paise |
| సుబ్బా : | సరే! మేం వెళ్తున్నాం. | Okay! We are going. |
| రవి : | కొంచెంసేపు కూర్చో. బస్సుకు టైము ఉంది. | Sit for a while. There is time for the bus. |

| | | |
|---|---|---|
| సుబ్బా : | నువ్వు కేరంబోర్డు ఆడుతున్నావు కదా! మేం వెళ్తాం. బస్‌స్టాపులోనే నిల్చుంటాం. అడుగో, నీ కోసం గోపి వస్తున్నాడు. మేం వెళ్తాం. వాడు మాటలతో టైము వేస్ట్ చేస్తాడు. | You are playing carroms. Aren't you? We will wait at the busstop itslef. See there! Gopi is coming. He will waste time with gossip. |
| | *** | *** |
| గోపి : | రవీ! ఇప్పటి దాకా ఏం చేస్తున్నావు? | Ravi! What are you doing till now? |
| రవి : | కేరంబోర్డు ఆడుతున్నాను. | I am playing carroms. |
| గోపి : | సినిమాకు పోదాం వస్తావా? | Let's go to a movie. Will you come? |
| రవి : | రేపు పోదాం. ఇవ్వేళ నాటకం చూద్దాం. | We will go tomorrow. Let's see a play today. |
| గోపి : | శర్మ సినిమాకే వెళ్దాం అంటున్నాడు. | Sarma says that we will go to *movie*. |
| రవి : | ఇవ్వేళ సాయంత్రం కృష్ణమూర్తిని చూడాలి. నువ్వు కూడా రా; కృష్ణమూర్తి ఇంటికి వెళ్దాం. అక్కడి నించి నాటకానికి వెళ్దాం. మనతో శారద కూడా వస్తుంది. సినిమాకు రేపు పోదాం. ఈ సినిమా ఎప్పటి దాకా ఉంటుంది? | I have to see Krishnamurti this evening. You too come; let's go to his house. From there let's go to the play. Sarada will also come with us. We will go to the movie tomorrow. How long will this movie be screened? |
| గోపి : | ఇంకా నాలుగు రోజుల దాకా ఉంటుంది. | It will be for four days. |
| రవి : | అయితే పరవాలేదు; సినిమా రేపు చూద్దాం. | Then no problem. We will go to the movie tomorrow. |

| | | | |
|---|---|---|---|
| గోపి | : | నాటకం ఎనిమిది గంటలకు. అప్పటి దాకా ఇక్కడే ఉందామా? | The play is at 8 o'clock. Shall we stay here till then? |
| రవి | : | ఇక్కడే కూర్చుందాం. నువ్వు చదరంగం ఆడ్తావు కదా! కాసేపు ఆడ్దాం. తరవాత అలా రోడ్డు మీద కాసేపు (घूमते हैं) తిరుగుదాం. దారిలో కృష్ణమూర్తి ఇంట్లో పది నిమిషాలు ఆగుదాం. అక్కణ్ణించి నాటకానికి వెళ్దాం. | We will sit here. You will play chess. Won't you? Let's play chess for a while. Later we go for a stroll on the road. On the way we halt for ten minutes at Krishnamurti's house. From there we go to the play. |
| గోపి | : | గిరి కూడా నాటకానికి వస్తాడేమో! | Giri may also come for the play. |
| రవి | : | పద! వాళ్ళింటి దాకా వెళ్దాం. వాడు కూడా వస్తాడేమో అడుగుదాం. | Then, come on! Let us go to his house and ask whether he would also come. |
| గోపి | : | నాకు ఆకలిగా ఉంది. | I am hungry. |
| రవి | : | దారిలో వసంత విహార్‌లో వేడివేడి ఇడ్లీ ఉంటుంది; తిందాం. | On the way at *Vasanta Vihar* hot *idli* will be available. Let us eat. |
| గోపి | : | సైకిలు తీసుకుపోదామా? | Shall we take the bicycle? |
| రవి | : | శారద కూడా వస్తుంది కదా! సైకిలు వద్దు. దాన్ని ఇక్కడే పెడ్దాం. నీ సంచీ కూడా ఇక్కడే పెట్టు. అదుగో శారద కూడా వస్తోంది; ఇక మనం బయల్దేరుదాం. | Sarada is also coming. Isn't she? bicycle is not required. Let's keep it here. Keep your bag also here. See there! Sarada is also coming. Then let's proceed. |
| గోపి | : | సరే! | Okay! |


## DRILLS

### a. Buildup drill

దొరుకుతుందా?
బస్సు దొరుకుతుందా?
మాకు బస్సు దొరుకుతుందా?
వెళ్ళటానికి మాకు బస్సు దొరుకుతుందా?
ఇప్పుడు వెళ్ళటానికి మాకు బస్సు దొరుకుతుందా?

ఉంటుంది.
ఎప్పటి దాకా ఉంటుంది?
ఇంకా ఎప్పటి దాకా ఉంటుంది?
ఈ సినిమా ఇంకా ఎప్పటి దాకా ఉంటుంది.

ఊళ్లోనే నీళ్లులేవు. కొబ్బరికాయలో మాత్రం ఎలా ఉంటాయండీ!
There is no water even in the town. So, how could there be in the coconut?



## b. Substitution drill

**Model (i)**

రవి ఒంటిగంటకు వస్తాడు.
తిను
రవి ఒంటిగంటకు తింటాడు.
చదువు
తీసుకో
వెళ్ళు
కొను
రాయి
పో
ఉండు
చూడు
తీసుకురా

**Model (ii)**

గిరిజ రమను డబ్బులు అడుగుతుంది.
రవి
గిరిజ రవిని డబ్బులు అడుగుతుంది.
నేను
నువ్వు
మీరు
మేం
మనం
అతను
ఆమె
ఆయన
అది
వాడు

**Model (iii)**

నేను ఇంటికి వెళ్లాను.
నువ్వు
నువ్వు ఇంటికి వెళ్లావు.
మేం
మనం
వాడు
వాళ్ళు
మీరు
ఆయన
సరళ
అది
అవి

**Model (iv)**

ఇప్పుడు మనం పాఠం చదువుదాం.
ఇంటికి–పో
ఇప్పుడు మనం ఇంటికి పోదాం.
పాఠం–విను
బజారుకు–వెళ్ళు
పాటలు–పాడు
శర్మను–చూడు
ఇక్కడ–ఉండు
ఉత్తరం–రాయి
బొమ్మలు–కొను
అక్కడ–కూర్చో
పుస్తకం–తీసుకో
రోడ్డుమీద–తిరుగు

## c. Interlocked substitution drill

**Model**

నేను రేపు రెండు చపాతీలు తింటాను.
సీత ..............................................
సీత రేపు రెండు చపాతీలు తింటుంది.
.................................... తీసుకురా
సీత రేపు రెండు చపాతీలు తీసుకోస్తుంది.
..................... పుస్తకాలు ..................
సీత రేపు రెండు పుస్తకాలు తీసుకోస్తుంది.
మేం ..............................................
మేం రేపు రెండు పుస్తకాలు తీసుకోస్తాం.
...................................... చదువు
మేం రేపు రెండు పుస్తకాలు చదువుతాం.

గోపి ఎల్లుండి ఆరుపుస్తకాలు చదువుతాడు.
సీత ..............................................
........................ ............ తీసుకుపో
........................ కాయితాలు ...........
మేం ............................................
.................................... తీసుకురా
......................... గడియారాలు ........
.................................... కొను
మనం ........................................
నువ్వు ........................................
......................... నవల ................
వాళ్ళు ........................................

## d. Response drill

**Model (i)** నువ్వు ఎప్పుడు వస్తావు? (రేపు)
నేను రేపు వస్తాను.

1. శర్మ ఎన్నో తారీకున ఇక్కడికి వస్తాడు? (ఆరు)
2. మీరు ఎప్పుడు గుంటూరు వెళ్తారు? (ఎనిమిదో తారీకు)
3. సరళ రేపు ఎక్కడికి వస్తుంది? (మీ ఇంటికి)

**Model (ii)** ఇప్పుడు మాకు ఏ బస్సు దొరుకుతుంది? (ఆరు)
ఇప్పుడు మీకు ఆరో నెంబరు బస్సు దొరుకుతుంది

1. ఇప్పుడు నాకు ఏ బస్సు దొరుకుతుంది? (మూడు)
2. రేపు రవికి ఏ బస్సు దొరుకుతుంది? (పన్నెండు)
3. ఇప్పుడు అతనికి ఏ బస్సు దొరుకుతుంది (పద్దెనిమిది)

**Model (iii)** ఇప్పుడు మనం ఏం చేద్దాం? (ఫాను-వెయ్యి)
ఇప్పుడు మనం ఫాను వేద్దాం.

1. రేపు మనం ఏం చేద్దాం? (బొమ్మలు–గియ్యి)
2. ఎల్లుండి మనం ఏం చేద్దాం? (సినిమా–చూడు)
3. శనివారం మనం ఏం చేద్దాం? (శర్మతో–మాట్లాడు)
4. ఇప్పుడు మనం ఏం చేద్దాం? (ఇక్కడ–నిల్చో)
5. ఈ పుస్తకాన్ని ఏం చేద్దాం? (బల్లమీద–పెట్టు)

**Model (iv)** ఈ సినిమా ఎప్పటి దాకా ఉంటుంది? (పదో తారీకు)
ఈ సినిమా పదో తారీకు దాకా ఉంటుంది.

1. శర్మ మైసూరులో ఎప్పటి దాకా ఉంటాడు? (ఎల్లుండి)
2. సరళ ఇక్కడ ఎప్పటి దాకా ఉంటుంది? (సోమవారం)
3. మీరు అక్కడ ఎప్పటి దాకా ఉంటారు? (జనవరి)

**Model (v)** అప్పటి దాకా ఏం చేస్తున్నావు? (అన్నం–తిను)
అప్పటి దాకా అన్నం తింటున్నాను.

1. అప్పటి దాకా ఏం చేద్దాం? (చదరంగం–ఆడు)
2. అప్పటి దాకా ఏం చేద్దాం? (నవల–చదువు)
3. ఇప్పటి దాకా ఏం చేస్తున్నావు? (రవితో–మాట్లాడు)

**Model (vi)**

రవికి ఎట్లా ఉంది? (జ్వరం)
రవికి జ్వరంగా ఉంది.

1. సుశీలకు ఎట్లా ఉంది? (తలనెప్పి)
2. నీకు ఎట్లా ఉంది? (కొత్త)
3. అతనికి ఎట్లా ఉంది? (ఆకలి)
4. అతనికి ఎట్లా ఉంది? (కష్టం)

## EXERCISES

**a.** Fill up the blanks with the accusative forms of the pronouns given in the parentheses.

1. నేను ....... (మీరు) చూస్తున్నాను.
2. శర్మ ....... (నేను) డబ్బులు అడుగుతున్నాడు.
3. సీత ....... (మనం) పేర్లు అడుగుతోంది.
4. నువ్వు ....... (వాడు) పుస్తకం అడుగు.
5. మేం ....... (నువ్వు) చూస్తాం.

**b.** Produce at least 35 correct sentences from the following table taking one word from each column using future tense forms of the verb.

| | | | |
|---|---|---|---|
| నేను<br>నువ్వు<br>ఆయన<br>మనం<br>మేం<br>వాడు<br>మీరు<br>సీత<br>అవి | రేపు | అన్నం<br>పుస్తకం<br>నా మాట<br>బాగా | తిను<br>తీసుకురా<br>చదువు<br>కొను<br>విను<br>పరిగెత్తు |

**c.** Match the following.

| A | B |
|---|---|
| 1. నేను | నాతో చదువుతాడు ( ) |
| 2. మనం | నన్ను చూడాలి అంటున్నారు ( ) |
| 3. సీత | గుంటూరు వెళ్తాను ( ) |
| 4. రవి | చదువుతుంది ( ) |
| 5. వాళ్ళు | అన్నం తింటాం ( ) |

**d.** Match the following.

| A | B |
|---|---|
| 1. పాటలు | ఆడుగుదాం ( ) |
| 2. ఆటలు | మాట్లాడ్దాం ( ) |
| 3. రవితో | పాడ్దాం ( ) |
| 4. గుంటూరు | వెళ్దాం ( ) |
| 5. రవిని | ఆడ్దాం ( ) |

**e.** Answer the following questions using the cue words.

1. మనం ఏం చేద్దాం?  (కలం–తీసుకో)
4. మనం రేపు ఏం చేద్దాం? (చదరంగం–ఆడు)
2. మనం ఎక్కడికి వెళ్దాం? (శర్మ–ఇల్లు)
3. మనం ఇప్పుడు ఏం చేద్దాం? (పాఠం–చదువు)
5. అప్పటి దాకా ఏం చేద్దాం? (పూలు–కొయ్యి)
6. సాయంత్రం ఏం చేద్దాం? (సినిమా–చూడు)

**e.** Answer the following questions based on the text of the lesson.

1. కృష్ణమూర్తి ఎవరిని చూడాలి?
2. వెంకటేశ్వర్లు, సుబ్బారావు ఇప్పుడే ఎందుకు వెళ్ళాలి?
3. సాయంత్రం రవితో ఎవరు వస్తారు?
4. రవి ఇప్పటి దాకా ఏం చేస్తున్నాడు?
5. శర్మ ఎక్కడికి వెళ్దాం అంటున్నాడు?
6. ఆ సినిమా ఇంకా ఎప్పటి దాకా ఉంటుంది?

## VOCABULARY

| | | | |
|---|---|---|---|
| మనల్ని | acc. form of మనం | ఇప్పటి– | oblique form of ఇప్పుడు |
| మమ్మల్ని | acc. form of మేం | –దాకా | till; untill; upto |
| నిన్ను | acc. form of నువ్వు | అప్పటి– | oblique form of అప్పుడు |
| मिलो దొరుకు | to be available; to be found | చదరంగం | chess |
| పైస | *paisa*; 1/100th of a rupee | కాసేపు | a short while |
| –సేపు | time | తిరుగు | to go round; wander |
| కేరంబోర్డు | carrom board | దారి | way; path |
| బస్స్టాపు | bus-stop | సైకిలు | bicycle |
| వేస్టుచెయ్యి | to waste | కొబ్బరికాయ | coconut (fruit) |

## GRAMMAR NOTES

**26.1.** In this lesson the future tense is introduced. The future tense forms are formed by the combination of the verbal base, the future tense suffix and the personal suffix (7.3.) in the said order.

Future Tense → Verbal base + future tense suffix + personal suffix

The same personal suffixes used in present tense (21.2.1.) are also used in the formation of the future tense forms.

**26.2.** –తా/–తుం *-tā/-tuM* is the future tense suffix.

**26.2.1.** –తుం *-tuM* occurs before the feminine inferior & equal, and neuter singular suffix – ది *-di*.

అది/ఆమె చదువు–తుం–ది — 'She (inf. & eql.) will read'.
*adi/āme caduvu-tuM-di*

అది/కుక్క చెట్టు ఎక్కు–తుం–ది — 'It/Dog will climb the tree'.
*adi/kukka ceṭṭu ekku-tuM-di*

**26.2.2.** –తా *-tā* occurs before the other personal suffixes.

| | |
|---|---|
| నేను దూకు–తా–ను<br>*nēnu dūku-tā-nu* | 'I will jump.' |
| మేం/మనం దూకు–తా–ం<br>*mēM/manaM dūku-tā-M* | 'We will jump.' |
| నువ్వు దూకు–తా–వు<br>*nuvvu dūku-tā-vu* | 'You (non-hon.sg.) will jump.' |
| మీరు దూకు–తా–రు<br>*mīru dūku-tā-ru* | 'You (pl.&hon.sg.) will jump.' |
| వాడు/అతను దూకు–తా–డు<br>*vāḍu/atanu dūku-tā-ḍu* | 'He (inf. & eql.) will jump.' |
| ఆయన/వారు దూకు–తా–రు<br>*āyana/vāru-dūku-tā-ru* | 'He (hon. & formal) will jump.' |

| | |
|---|---|
| ఆమె/ఆవిడ/వారు దూకు-తా-రు *āme/āviḍa/vāru dūku-tā-ru* | 'She (hon. & formal) will jump.' |
| వాళ్ళు దూకు-తా-రు *vāḷḷu dūku-tā-ru* | 'They (hum.) will jump.' |
| అవి దూకు-తా-యి *avi dūku-tā-yi* | 'They (neut.) will jump.' |

**26.3.** Since the future tense suffix is also begins in -త్ *-t* like the present tense suffix (21.1.1.), all the changes that occur in the verbal bases before the present tense suffix will also occur before the future tense suffix.

| | | | |
|---|---|---|---|
| రా | : | వస్-తా-డు = వస్తాడు | 'He will come.' (21.4.) |
| *rā* | : | *vas-tā-ḍu* | |
| వెళ్ళు | : | వెళ్-తా-ను = వెళ్తాను | 'I will go.' (21.4.) |
| *veḷḷu* | : | *veḷ-tā-nu* | |
| తీసుకురా | : | తీసుకోస్-తా-వు = తీసుకోస్తావు | 'You will bring.' (21.4.) |
| *tīsukurā* | : | *tīsukōs-tā-vu* | |
| కొయ్యి | : | కోస్-తుం-ది = కోస్తుంది | 'She/It will cut.' (22.1.) |
| *koyyi* | : | *kōs-tuM-di* | |
| రాయి | : | రాస్-తుం-ది = రాస్తుంది | 'She/It will write.' (22.1.) |
| *rāyi* | : | *rās-tuM-di* | |
| చూడు | : | చూస్-తా-డు = చూస్తాడు | 'He (non-hon.) will |
| *cūḍu* | : | *cūs-tā-ḍu* | see.' (22.2.) |
| కొట్టు | : | కొడ్-తా-వు = కొడ్తావు | 'You will hit/beat.' (22.3.) |
| *koṭṭu* | : | *koḍ-tā-vu* | |
| తిను | : | తిం-టా-యి = తింటాయి | 'They (neut.) will eat.' (23.2.) |
| *tinu* | : | *tiM-ṭā-yi* | |
| ఉండు | : | ఉం-టా-రు = ఉంటారు | 'They (hum.) will be |
| *uMḍu* | : | *uM-ṭā-ru* | /stay.'(23.2.) |
| తీసుకో | : | తీసుకుం-టా-ను = తీసుకుంటాను | 'I will take.' (23.2.) |
| *tīsukō* | : | *tīsukuM-ṭā-nu* | |

చెప్పు : చెప్/చెబు-తా-ను = చెప్తాను/చెబుతాను
*ceppu : cep/cebu-tā-nu = ceptānu/cebutānu* 'I will tell.' (25.4.)

**26.4.** The future tense forms are also used to express present indefinite and habitual tenses.

| | | |
|---|---|---|
| Present Indefinite | : *He comes.* | వాడు వస్తాడు.<br>*vāḍu vastāḍu.* |
| | *I Stay there.* | నేను అక్కడ ఉంటాను.<br>*nēnu akkaḍa uMṭānu* |
| Habitual | : *I drink tea daily.* | రోజూ నేను టీ తాగుతాను.<br>*nēnu rōjū ṭī tāgutānu.* |
| | *Cats climb trees.* | పిల్లులు చెట్లు ఎక్కుతాయి.<br>*pillulu ceṭlu ekkutāyi.* |

**26.5.** The hortative form of the verb is also introduced in this lesson. Hortative form expresses a proposal by the speaker involving both the speaker and the listener in performing the action indicated by the verb. Therefore, the subject for the hortative verb will always be మనం *manaM* 'we (incl.)' the first person inclusive plural pronoun.

**26.5.1.** –దాం *-dāM* is the hortative suffix added to the verbal base to form the hortative form.

(మనం) చదువు–దాం. *manaM caduvu-dāM.* 'Let us (incl.) read.'

**26.6.** The changes, if any, the verbal bases undergo before a suffix beginning with ద్ *d* are similar to those changes they (the verbal bases) undergo before a suffix beginning with త్ *t*.

(i) య్యి/యి *yyi/yi* ending bases change the final syllable to స్ *s* and the penultimate vowel is lengthened if it is short. (22.1.)

చెయ్యి + దాం = చేస్+దాం = చేద్–దాం (26.7.) = చేద్దాం 'Let us do.'
*ceyyi + dāM = cēs-dāM = cēd-dāM*



hortative = (present verbal participle) – (last two codepoints) + దాం,
and then replace suffix స్దాం with ద్దాం.

రాయి + దాం = రాస్+దాం = రాద్-దాం (26.7.) = రాద్దాం 'Let us write.'
*rāyi + dāM = rās-dāM = rād-dāM*

(ii) ట్టు *ṭu* ending bases change the final syllable to డ్ *ḍ*. (22.3.)

కొట్టు + దాం = కొడ్+దాం = కొడ్-దాం = కొడ్దాం 'Let us hit/beat.'
*koṭṭu + dāM = koḍ-dāM = koḍ-dāM*

(iii) Among the అను *anu* group of verbs the ను *nu* ending verbs change their final ను *nu* to ం *M* (*sunna*); ఉండు *uMḍu* drops its final డు *ḍu*, and ఓ *ō* ending verbs change their final ఓ *ō* to ఉం *uM.* (23.2.)

అను + దాం = అం-దాం = అందాం 'Let us say.'
*anu + dāM = aM-dāM*
ఉండు + దాం = ఉం-దాం = ఉందాం 'Let us stay/wait.'
*uMḍu + dāM = uM-dāM*
తీసుకో + దాం = తీసుకుం-దాం = తీసుకుందాం 'Let us take.'
*tīsukō + dāM = tīsukuM-dāM*
కూర్చో + దాం = కూర్చు-దాం = కూర్చుందాం 'Let us sit.'
*kūrcō + dāM = kūrcuM-dāM*

(iv) వెళ్ళు *veḷḷu* becomes వెళ్- *veḷ-* (21.4.), and చెప్పు *ceppu* becomes చెప్- *cep-* or చెబు- *cebu-* (25.4.)

వెళ్ళు + దాం = వెళ్-దాం = వెళ్దాం 'Let us go.'
*veḷḷu + dāM = veḷ-dāM*
చెప్పు + దాం = చెప్/చెబు-దాం = చెప్దాం/చెబుదాం 'Let us tell.'
*ceppu + dāM = ceppu/cebu-dāM*

(v) రా *rā* becomes వస్- *vas-* (21.4.), and తీసుకురా *tīsukurā* becomes తీసుకోస్- *tīsukōs-* (21.4.)

రా + దాం = వస్-దాం = వద్-దాం (26.7.) = వద్దాం 'Let us come.'
*rā + dāM = vas-dāM = vad-dāM*
తీసుకురా + దాం = తీసుకోస్-దాం = తీసుకోద్-దాం (26.7.) = తీసుకోద్దాం
*tīsukurā + dāM = tīsukōs-dāM = tīsukōd-dāM* 'Let us bring.'

(vi) చూడు *cūḍu* becomes చూస్– *cūs*- (22.2.).

చూడు + దాం = చూస్–దాం = చూద్–దాం (26.7.) = చూద్దాం 'Let us see.'
*cūḍu + dāM = cūs-dāM = cūd-dāM = cūddāM*

**26.7.** *Sandhi* : The final స్ *s* of a verbal base changes to ద్ *d* when followed by a suffix beginning with ద్ *d.*

స్ + ద్ = ద్ద్ *s + d = dd*
స్ + దాం = ద్దాం *s + dāM = ddāM*
చేస్ + దాం = చేద్దాం 'Let us (incl.) do.'
*cēs + dāM = cēddāM*
చూస్ + దాం = చూద్దాం 'Let us (incl.) see.'
*cūs + dāM = cūddāM*
వస్ + దాం = వద్దాం 'Let us (incl.) come.'
*vas + dāM = vaddāM*
తీసుకోస్ + దాం = తీసుకోద్దాం 'Let us (incl.) bring.'
*tīsukōs + dāM = tīsukōddāM*

**26.8.** The accusative forms of నువ్వు *nuvvu*, మేం *mēM* and మనం *manaM* are నిన్ను *ninnu*, మమ్మల్ని *mammalni* and మనల్ని *manalni* respectively. Recall that the first and second person pronouns have some modified forms when declined for accustive case (20.2.4.).

| | Pronoun | | Accusative case form | |
|---|---|---|---|---|
| I per.sg. | నేను *nēnu* | 'I' | నన్ను *nannu* | 'me' |
| I per.incl.pl. | మేం *mēM* | 'we' | మమ్మల్ని *mammalni* | 'us' |
| I per.excl.pl.. | మనం *manaM* | 'we' | మనల్ని *manalni* | 'us' |
| II per.inf.sg. | నువ్వు *nuvvu* | 'you | నిన్ను *ninnu* | 'you' |
| II per.pl.&hon.sg. | మీరు *mīru* | 'you' | మిమ్మల్ని *mimmalni* | 'you' |

**26.9.** –దాకా *-dākā* 'till; upto' is a postposition (4.6.).

నేను సాయంత్రం దాకా ఇక్కడే ఉంటాను, 'I will be here till evening.'
*nēnu sāyaMtraM dākā ikkaḍē uMṭānu.*
మా ఇంటి దాకా వెళ్ళు! 'Go upto my house!'
*mā iMṭi dākā veḷḷu!*

**26.10.** The oblique bases of అప్పుడు *appuḍu* 'then', ఇప్పుడు *ippuḍu* 'now', and ఎప్పుడు *eppuḍu* 'when' are అప్పటి– *appaṭi*, ఇప్పటి *ippaṭi* and ఎప్పటి *eppaṭi* respectively.

**26.11.** –సేపు *-sēpu* 'time' is a bound form. That is, this form can not be used in isolation as an independent word. It is always used along with an adjective.

| | | |
|---|---|---|
| అంత సేపు | *aMta sēpu* | 'That much time' |
| ఇంత సేపు | *iMta sēpu* | 'This much time' |
| ఎంత సేపు | *eMta sēpu* | 'how much time' |
| గంట సేపు | *gaMṭa sēpu* | 'an hour time' etc. |

**26.12.** Notice the following *sandhi* process.

The డు *ḍu* ending bases normally drop the final ఉ *u* when followed by a suffix beginning with త్ *t* or ద్ *d*. However, if the suffix begins with తు *tu* or తూ *tū* the final ఉ *u* of the base is optionally dropped in writing.

ఆడు + తున్నా-ను = ఆడుతున్నాను/ఆడ్తున్నాను 'I am playing.'
*āḍu + tunnā-nu = āḍutunnānu/āḍtunnānu*
ఆడు + తా-డు = ఆడ్తాడు 'He will play.'
*āḍu + tā-ḍu = āḍtāḍu*
ఆడు + దాం = ఆడ్దాం 'Let us play!'
*āḍu + dāM = āḍdāM*

**26.13.** Notice the benefactive function (13.2.1.) of the dative case suffix –కు/–కి *-ku/-ki* in the following sentence.

మాకు బస్సు దొరుకుతుందా? ‘Do we get a bus now?. (Will a bus
*māku bassu dorukutuMdā?* be available to us now?)

**26.14.** Notice the use of the locative case marker –లో *-lō* in the following sentence.

అతను ఈ టైములో ఇంటి దగ్గర ఉంటాడు. ‘He will be *at* home *at* this time.’
*atanu ī ṭaimulō iMṭi daggara uMṭāḍu.*

**26.15.** Notice the use of the dative subject in the sentences like the following.

నాకు ఆకలిగా ఉంది. ‘I am hungry.’
*nāku ākaligā uMdi.*
రవికి తలనెప్పిగా ఉంది. ‘Ravi has headache.’
*raviki talaneppigā uMdi.*

This is a possessive functionof the dative case suffix. (cf. 14.1.3.; 14.1.4.; 20.8.)

**26.15.1.** Recall the use of the following structure introduced in lesson 22 (22.16.) : [abstract noun + గా *gā*] + existential verb ఉంది *uMdi.* The sentences presented in 26.15. above show the use of such structure along with a dative noun.

Dative noun + [abstract noun + గా *gā*] + existential verb ఉంది *uMdi.*

నాకు ఆకలిగా ఉంది. ‘I am hungry.’
*nāku ākaligā uMdi.*
రవికి తలనెప్పిగా ఉంది. ‘Ravi has headache.’
*raviki talaneppigā uMdi.*